# ఆదిలాబాద్ వార్త



మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

శనివారం 6, సెప్టెంబర్ 2025




# బై.. బై.. గణేశా..



* గణనాథునికి ఘనంగా వీడ్కోలు
* ఘనంగా వినాయక నిమజ్జనం
* బందోబస్తు నిర్వహించిన పోలీసులు

నస్పూర్, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త

గణపతి బప్పా మోరియా.. జై బోలో గణేష్ మహారాజ్ కీ జై.. పుడ్చా వర్షి లవ్కర్ యా (గణపతి బప్పా, వచ్చే ఏడాది త్వరగా రా) అంటూ నినాదాలు చేస్తూ, భక్తి పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ తమ భక్తిని చాటుకుంటారు. వినాయకా ఇక సెలవు అంటూ భక్తి ప్రపత్తులతో విఘ్నాలకు అధిపతి, ప్రథమ పూజ్యుడు, ఆదిదేవుడు గణనాథునికి వీడ్కోలు పలికారు. నస్పూర్ పట్టణ పరిధిలో మండపాల్లో ప్రతిష్ఠించిన వినాయకులకు తొమ్మిది రోజుల పాటు అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. సోమవారం నస్పూర్ పట్టణంలోని శ్రీలక్ష్మి గణేష్ మండలి వద్ద కమిటీ సభ్యులు, భక్తులు గణనాథునికి అర్చకులు సముద్రాల వెంకట రమణ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. భారీగా వచ్చిన భక్తులతో వినాయక మండపం పరిసరాలల్లో సందడి నెలకొంది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సాంప్రదాయ వస్త్రధారణతో యువతీ, యువకులు నృత్యాలు చేస్తూ రంగులు చల్లుకుంటూ, కేరింతలు కొడుతూ భక్తి ప్రపత్తులతో గణనాథునికి సెలవు పలికారు. నిమజ్జన ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగాయి.

2 లో..





## పెద్దవాగు వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన సిర్పూర్ శాసనసభ్యుడు హరీష్‌బాబు



కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త

కాగజ్‌నగర్ పట్టణంలోని పెద్దవాగు వద్ద రేపు జరగనున్న గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షించిన సిర్పూర్ శాసన సభ్యుడు డా. పాల్వాయి హరీష్‌బాబు **మిగతా 2లో..**

## నియామక ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమానికి తరలిన గ్రామ పాలన అధికారులు

* మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

నస్పూర్, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త

ప్రభుత్వం చేపట్టిన గ్రామ పాలనాధికారులకు నియామక ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమానికి గ్రామ పాలన అధికారులు తరలి వెళ్లారని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం నుండి 3 బస్సులను జిల్లా ఆదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, లక్షెట్టిపేట, హాజీపూర్ **మిగతా 2లో..**




## జీఎస్టీ సంస్కరణలతో భారత ఆర్థికవృద్ధి వేగవంతం

* భాజపా జిల్లా అధ్యక్షుడు ధోని శ్రీశైలం



కాగజ్‌నగర్ రూరల్, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త

జీఎస్టీ సంస్కరణలతో భారత ఆర్థిక వృద్ధి వేగవంతం అవధుంధి అన్నీ భాజపా జిల్లా అధ్యక్షుడు ధోని శ్రీశైలం అన్నారు కాగజ్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే గారి నివాసంలో శుక్ర వారం పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించ రుఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం మాట్లాడుతూ జీఎస్టీ స్లాబ్ లను ఐదు శాతం మరియు 18 శాతానికి తగ్గించడంతో నిత్యవసర సరుకుల ధరలు తగ్గు తాయని, అలాగే ఆర్థిక సంస్కరణ లకు వెసులు బాటు కల్పించినట్లు అవుతుందని తెలిపారు. కార్లు మొదలుకొని రిఫ్రిజిరేటర్, టీవీల ధరలు కూడా తగ్గుతాయని, వివిధ ఉత్పత్తులపై జీఎస్టీ పన్ను శాతాన్ని తగ్గించడంతో ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చినట్టు అవుతుందని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి దార్శనికత వలన భారత్ ఎటువంటి సవాళ్లైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు, అసెంబ్లీ కన్వీనర్ గొల్లపల్లి వీరభద్ర చారి, పట్టణ అధ్యక్షులు ఆర్మీ శివ, మాజీ కౌన్సిలర్ సింధం శ్రీనివాస్, బాల్క శ్యామ్, అరుణ్ లోయ, పిర్సింగుల తిరుపతి, సంతోష్ ఠాకూర్, సదానందం, కోట వేణు, సాయి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# బై.. బై.. గణేశా...





(మొదటిపేజీ తరువాయి)

వాహనాలను మామిడి తోరణాలతో ముస్తాబు చేసి విఘ్నేశ్వరుడిని నిమజ్జనానికి తరలించారు. మంచిర్యాల రూరల్ సీఐ అశోక్, సీసీసీ నస్పూర్ ఎస్ఐ యు. ఉపేందర్ రావులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బలగాలతో పటిష్ట బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జక్కినబోయిన గోపాల్, అనుమండ్ల వెంకట్ రెడ్డి, రామగిరి బాలరాజు, మండల తిరుపతి, క్యాతం రాజేష్, టేకుమట్ల అంజయ్య, గోపతి తిరుపతి, బేర సత్యం, చిందం రాజు, ఇప్పలపల్లి రాయమల్లు, చందా శ్రీనివాస్, మండల శివ, చందా శివ, మహిళలు, చిన్నారులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

**చింతలమానేపల్లి, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త**

చింతలమానేపల్లి మండల వ్యాప్తంగా శుక్రవారం వినాయక నిమజ్జన వేడుకలను భక్తులు ఘనంగా జరుపుకున్నారు. నవరాత్రుల పాటు ప్రత్యేక పూజలు అందుకున్న గణనాథులను భక్తులు భాజా భజంత్రీలు, కోలాటాలు, నృత్యాలు చేస్తూ గ్రామ పెద్దలు, గణేష్ మండప నిర్వాహకులు, యువతీ, యువకులు గ్రామ సమీపంలోని వాగులు, చెరువుల్లో నిమజ్జనం చేశారు. నవరాత్రులు పూజ్నలదుకున్న గణనాథుల వద్ద ప్రతిష్ఠించిన లడ్డు, కలశము, పంచే, పండ్లు వేలం పాటలో పలువురు పోటీపడి దక్కించుకున్నారు. చింతలమానేపల్లి మండలంలోని పలు గ్రామాల్లోని వీధుల గుండా గణనాథులను శోభయాత్ర నిర్వహించగా.. యువత కేరింతలు కొడుతూ.. నృత్యాలు..చేస్తూ గణనాథుని నిమజ్జన సంబరాల్లో పాల్గొన్నారు.

## కబూలీ తెల్ల శనిగలతో కొలువుదీరిన గణనాథున్ని సందర్శించిన ఉన్నత అధికారులు



గణనాథుని దర్శించుకున్న అధికారులు

**కాగజ్‌నగర్, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త**

కాగజ్‌నగర్ పట్టణంలోని కాపువాడలో పర్యావరణానికి ప్రతీకగా 16 కిలోల కబూలీ తెల్ల శనిగలు తో కొలువుదీరిన గణనాథుని గురువారం రాత్రి జిల్లా అడిషనల్ ఎస్పీ చిత్తరంజన్, సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల, ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ సుశాంత్ సుఖ్ దేవ్, సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వార్డ్ కౌన్సిలర్ పిర్సింగుల జయచందర్, మండప నిర్వాహకులు ఉన్నత అధికారులకు తీర్థప్రసాదాలు అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ చిత్తరంజన్ మాట్లాడుతూ ప్రజలందరూ గణేష్ నిమర్జనం శోభాయాత్రలో శాంతియుతంగా పాల్గొనాలని ప్రశాంత వాతావరణంలో గణనాథుని నిమజ్జనం చేయాలని పట్టణ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గణేష్ మండలి కమిటీ సభ్యులు, కాలనీవాసులు మహిళలు పాల్గొన్నారు

## నూతన పదవిలో బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ మధు కుమార్

**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త**



రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రిలో కొత్తగా డిప్యూటీ సిఎంఓగా నియమితులైన డాక్టర్ మధు కుమార్ శుక్రవారం నాడు అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన స్థానిక శ్రీ లక్ష్మీ ్ర గణపతి దేవాలయాన్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు డాక్టర్ మధు కుమార్‌ను శాలువ కప్పి సత్కరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ పి.ఓ మదర్, పి.ఏ కృష్ణమూర్తి, మేట్రన్ టి.వి. విజయలక్ష్మి ్ర, సిస్టర్ పుష్ప, ఏఐటీయూసీ ఫిట్ కార్యదర్శి నాగేంద్ర బట్టు, ఐఎన్టియూసీ కేంద్ర కమిటీ సభ్యుడు మేకల రాజయ్య, సీఐటీయూసీ ఫిట్ కార్యదర్శి పి.శ్రీకాంత్, భారత్ తిరుపతి, పనాస రమేష్, ఎలక్ట్రీషియన్ జమదగ్ని తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా వార్డ్ అసిస్టెంట్స్ యూనియన్ నాయకులు, పారామెడికల్ సిబ్బంది డాక్టర్ మధు కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## కార్మిక హక్కుల సాధనలో నిలిచిన కొమురయ్య

**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 5 (ప్రభాతవార్త):**

రామకృష్ణాపూర్ సిహెచ్‌పిలో పిట్ కార్యదర్శి హరీరామకృష్ణ ఆధ్వర్యంలో యూనియన్ నాయకుడు మనుబోతుల కొమురయ్య 29వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచల భారత ట్రేడ్ యూనియన్ సంఘం ఉపాధ్యక్షుడు లింగయ్య, కేంద్ర కార్యదర్శి అక్బర్ అలీ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారు ప్రసంగిస్తూ కొమురయ్య నాయకత్వంలో కార్మికులు అనేక హక్కులు సాధించారని గుర్తు చేశారు. ముఖ్యంగా పింఛను హక్కులు, మహిళా కార్మికులను భూగర్భంలోకి దింపకుండా భూమిమీద పనిచేయేలా చేసిన నిర్ణయం, బొగ్గు భారత సంస్థలో లేనివిధంగా సింగరేణి ఉద్యోగులకు అదనంగా వేతనవృద్ధి కల్పించడం, హోదా పథకం అమలు వంటి విజయాలు ఆయన సాధించారని వివరించారు.కంపెనీ నష్టాల్లో మునిగిపోయి బీఐఎఫ్ఆర్‌లోకి చేరిన సమయంలో కార్మికులను ఏకం చేసి, సింగరేణిని లాభాల దారిలో నడిపించిన ఘనత కూడా కొమురయ్య దేనని వారు కొనియాడారు. ఆయన పేరు ఎల్లప్పుడూ కార్మికుల మదిలో నిలిచి ఉంటుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో సిహెచ్‌పి పిట్ కమిటీ సభ్యులు సిరాజ్, శ్రీధర్, కృష్ణస్వామి, నరేంద్ర, శ్రీనివాస్, చంద్రు, కిషోర్‌కుమార్, కోటేశ్, జె.శ్రీనివాస్, మల్లమ్మ, చిలకమ్మ, రక్షిత, పద్మతో పాటు పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.



కొమురయ్య 29వ వర్ధంతి సభ దృశ్యం



## గణనాథుడి లడ్డూ రూ.1,11,111లకు దక్కించుకున్న మైదం కాలేష్

**కాగజ్‌నగర్ రూరల్. సెప్టెంబర్ 05, ప్రభాతవార్త**

కాగజ్‌నగర్ మండలంలోని చింతగూడ కోయవాగు గ్రామంలో నవోదయ గణేష్ మండలిలో గణనాథుడి ప్రత్యేక పూజలు అందుకున్న లడ్డు వేలం పాట రికార్డు స్థాయిలో పలికింది. ఇక్కడి గణనాథుడి లడ్డు చాలా ప్రసిద్ధి చెందిందడం తో లడ్డూ వేలం పాటలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాగా మైద కాలేష్ అనే భక్తులు 1లక్ష 11వేల111 రూపాయకులకు పాట పాడి లడ్డూను కైవసం చేసుకున్నాడు. గత సంవత్సరం గణేష్ లడ్డూ వేలం పాటు రూ.79,116 వేలకు పలుకగా ఈ సంవత్సరం రికార్డు స్థాయిలో రూ. 1లక్షల 11వేల 111కు పలికింది. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటి సభ్యులు, గ్రామస్థులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దవాగు వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన సిర్పూర్ శాసనసభ్యుడు హరీష్‌బాబు

(మొదటిపేజీ తరువాయి)

మున్సిపల్, పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. గత సంవత్సరం జరిగిన తప్పిదాలను పునరావృతం కాకుండా చూడాలని, పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. కరెంటు సమస్య లేకుండా ఏర్పాట్లు చేయాలని ఎలక్ట్రిసిటీ ఎస్ఈ రాథోడ్ శేషారావుకి సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రామానుజం, సిఐలు ప్రేమ్ కుమార్, కుమార స్వామి, ఎస్ఐ సందీప్, మున్సిపల్ కమిషనర్ రాజేందర్, డీఈ రమాదేవి, భాజపా జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం, పట్టణ అధ్యక్షులు ఆర్మీ శివ, అసెంబ్లీ కన్వీనర్ గొల్లపల్లి వీరభద్ర చారి, మాజీ కౌన్సిలర్లు సింధం శ్రీనివాస్, బాల్క శ్యామ్, అరుణ్ లోయ, సంతోష్ ఠాకూర్, పెద్ది హరీష్, సదానందం, మహేష్ ఠాకూర్, రెహన్, అనిల్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## నియామక ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమానికి తరలిన గ్రామ పాలన అధికారులు

(మొదటిపేజీ తరువాయి)

మండలాల తహసిల్దారులు దిలీప్ కుమార్, శ్రీనివాసరావు దేశ్ పాండే లతో కలిసి జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హైదరాబాద్ లోని హైటెక్ సిటీలో జరగనున్న కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతులమీదుగా గ్రామ పాలనా అధికారులకు నియామక ఉత్తర్వులు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామ పాలనాధికారుల పోస్టింగ్ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, నిబంధనలకు లోబడి నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా నుండి 124 మంది గ్రామ పాలనాధికారులు ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యేందుకు 3 బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి బస్సులో ఒక ఉపతహసిల్దార్, ఒక పోలీస్ కానిస్టేబుల్ ఉంటారని, గ్రామ పాలన అధికారులకు భోజన సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాగజ్‌నగర్ డీఎస్పీగా వహీదుద్దీన్ బాధ్యతలు స్వీకరణ

**కాగజ్‌నగర్ రూరల్, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త**



కాగజ్‌నగర్ సబ్ డివిజనల్ పోలీస్ అధికారిగా (డి.ఎస్.పి ) వహీదుద్దీన్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ డిఎస్పీగా విధులు నిర్వహించిన రామాన్నుజకు అడిషనల్ ఎస్పీగా ప్రమోషన్ వచ్చింది. ఇక్కడికి డిఎస్పి గా బదిలీ అయిన వహీదుద్దీన్ హైదరాబాదులో రైల్వే అండ్ రోడ్ సేఫ్టీ విభాగంలో డిఎస్పిగా విధులు నిర్వహించారు.

## ఎమ్మెల్సీని కలిసిన మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు

**కాగజ్‌నగర్, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త**

కాగజ్‌నగర్ మున్సిపల్ కార్మికలు తమ సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం రోజున ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ ని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా కార్మికులు వారి జీతాలు 3 నెలల నుండి పెండింగ్ లో ఉన్నాయ్ అని తమ జీవనం కష్టతరం అవుతున్నాయి అని వాపోయారు.గతం లో పెండింగ్ లో ఉన్న తమ జీతాలను మీ వల్లే వచ్చాయి అని ఈసారి కూడా జీతాలు మంజూరు చేయించాలని ఎమ్మెల్సీ కి మున్సిపల్ కార్మికులు విజ్ఞప్తి చెయ్యగా ఎమ్మెల్సీ దండే విఠల్ సానుకూలంగా స్పందించి త్వరలోనే జీతాలు మంజూరు అయ్యేలా కృషి చేస్తామని తెలియజేశారు.

